

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 27 అక్టోబర్ 2023 | www.navatelangana.com

పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ.. బ్లడ్ డొనేషన్



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీస్ ఫ్లాగ్ డే.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరిస్తూ గురువారం సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం, కళ్యాణ మండపంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అదనపీ ఎస్పీ డా.పి.అశోక్, డా.అనిల్ కుమార్, సూపరిండెంట్, డా. ఆంజనేయులు ఆర్ఎంఓ, డా.శ్రీలేఖ మెడికల్ అధికారి, డా.జ్యోతి మెడికల్ అధికారి (పోలీసు) రమేష్ కుమార్ పాల్గొన్నారు.

సీసీఎస్ పోలీసుల తనిఖీలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ ఆదేశాల అనుసారం జిల్లా సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆద్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీంగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం, డబ్బు రవాణపై ఉక్కు పాదం మోపుతు దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఉదయం పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో రెండు బెల్ట్ షాపులు, చిట్కుల్ వడ్డెర కాలనీలో రెండు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా నడుపుతున్న 45 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఎస్సై సాయిలు, ఏఎస్ఐ మాణిక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి తప్పనిసరి



నవతెలంగాణ-జోగిపేట

రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.శరత్ సూచించారు. అందోల్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాన్ని గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ సిస్టం ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ప్రతీ పోలీస్ స్టేషన్లో బందోబస్తు కచ్చితంగా ఉంటుందన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జోగిపేట ఆర్డిఓ పాండు, నోడల్ ఆఫీసర్ బాలాజీ, రమేష్, తహసిల్దార్ అంటోనీ, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ అరుణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

దళితులకు అండగా ఉంటా



నవతెలంగాణ-కొండాపూర్

దళితులకు అన్ని విధాలులుగా అండగా ఉండి.. వారి సంక్షేమానికి కృషి చేస్తానని టీఎస్‌హెడీసీ చైర్మెన్, బీఆరఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. తోగార్‌పల్లి గ్రామ శివారులో మండల దళిత సంఘాల నేతల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. దళిత ఐక్య వేదిక ద్వారా చింతా ప్రభాకర్ గెలుపునకు అహర్నిశలు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎర్రోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌కు ఓట్లు వేయించి గెలిపించి దళితుల సత్తా చాటాలన్నారు.

మీకు తెలుసా!

సిద్దిపేట నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎక్కువసార్లు ఇక్కడి నుంచి ఎన్నికైన వారిలో కేసీఆర్, టి.హరీశ్‌రావు ఉన్నారు. సిద్దిపేట నియోజవకర్గంలో 1985 నుంచి 1999 వరకు వరకు కేసీఆర్ టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2001లో ఉప ఎన్నికలో, 2004లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసి కేసీఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2008, 2010 ఉప ఎన్నికల్లో, 2009, 2014, 2018లో టి.హరీశ్‌రావు టీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



వరి కోతలు షురూ!

- కొనుగోళ్లకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం
- రైతులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు
- గన్నీ బ్యాగులు, తార్పాలిన్ల కొరతలేకుండా చర్యలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 1012 కొనుగోలు కేంద్రాలు

ఖరీఫ్ సీజన్ వరి కోతలు షురువయ్యాయి. ముందస్తు సాగు చేసన ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభం కాగా కాస్త ఆలస్యంగా నాట్లు వేసిన చోట నవంబర్ మొదటి వారంలో కోతలు ప్రారంభం కానున్నాయి. ధాన్యం మార్కెట్లకు రానున్నందున కొనుగోళ్ల కోసం అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీఎస్ఓలు, డీఆర్‌డీఓ ఇతర అధికారులు ఎన్నికల విధులతో పాటు ఇతర పరిపాలనా పనుల్ని కూడా చక్కదిద్దుతున్నారు. అందులో భాగంగా ధాన్యం కొనుగోళ్ల సజావుగా సాగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వరి సాగు అధికంగా ఉంది. మెదక్ జిల్లాలో 3.65 లక్షల ఎకరాల్లో సంగారెడ్డి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో సిద్దిపేట జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. మూడు జిల్లాల్లో కలిపి 15.20 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడుల్ని సేకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నా రు. మూడు జిల్లాల్లో వరి సాగు విస్తీర్ణం మేరకు కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే కొన్ని చోట్ల ధాన్యం కొనుగోళ్ల షురూ అయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సంవృద్ధిగా కురియడంతో పాటు ప్రాజెక్టులన్నీ జలకళతో నిండిపోయాయి. దీంతో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో వరి సాగు ఘననీయంగా పెరిగింది. మెదక్ జిల్లాలో 3.65 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. సుమారు 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ సంస్థల ద్వారా సేకరించేందుకు ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట జిల్లాల్లోనూ 3.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఇక్కడ కూడా 6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సేకరించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోళ్ల చేసే అవకాశముంది. మూడు జిల్లాల్లోనూ సాగునీటి లభ్యత పుష్కలంగా ఉండడంతో ఖరీఫ్‌లో వరి సాగు అంచనాకు మించి జరిగింది. ఆ మేరకు పంట దిగుబడులు కూడా ఆశించిన .

2లో...

కాంగ్రెస్‌కు కంచుకోట

జహీరాబాద్ నియోజకవర్గంలో 15సార్లు సాధారణ ఎన్నికలు

నియోజకవర్గం ఏర్పడిన 1952నుండి జరిగిన అన్నీ ఎన్నికల్లోను, 1994,2018 లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో రెండు సార్లు మినహా ప్రత్యర్థి పార్టీలు ఎవ్వరు ఉన్నా, ఎవరి గాలి వీచినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందారు.... ఆ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కావడం విశేషం.

2లో...

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరుగాంచిన జహీరాబాద్ రాష్ట్ర ఏర్పడిన అనంతరం టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందడం సంచలనంగా మారింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. అప్పటి హైదరాబాద్ స్టేట్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన వై.గుండెరావు గెలుపొందారు. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా 7సార్లు 1957, 1962, 1967, 1972, 1977, 1983, 1985లలో స్వర్గీయ ఎం.బాగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందడం చరిత్రగా చెప్పొచ్చు. 1989లో జరిగిన ఎన్నికల్లో పి నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో

ZAHIRABAD (SC)

ఏసీబీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో కవాతు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన వీధులగుండా కేంద్ర బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలవేళ కేంద్ర బలగాలతో కలిసి పోలీస్ బలగాలు ప్రజలకు భరోసా కల్పిస్తూ, సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ కేంద్ర రాష్ట్ర బలగాలను వినియోగించుకొని శాంతి భద్రతలను కాపాడుటకు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వాసాల సతీష్, సీఐ కిరణ్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ జవానుల కవాతు ర్యాలీ

నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలో బుధవారం రాత్రి గజ్వేల్ ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని సీఆర్పీఎఫ్ జవానులతో కవాతు ర్యాలీ నిర్వహించారు. సుమారు 50 మంది జవానులు పాల్గొన్నారు. శాంతి భద్రతలు అదుపులో లేకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సై చంద్రమోహన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో విస్తృత వాహనాల తనిఖీ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హుస్నాబాద్‌కు కేంద్ర బలగాలు చేరుకున్నాయి. స్థానిక పోలీసులు కేంద్ర బలగాలతో గురువారం హుస్నాబాద్ పట్టణంలో నలుమూలల విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. హుస్నాబాద్ సీఐ ఏర్రల కిరణ్ ఎప్పటికప్పుడు కేంద్ర బలగాల తనిఖీలను పర్యవేక్షిస్తున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని ఏనే వద్ద హుస్నాబాద్ నుంచి అక్కన్నపేటకు వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడి వద్ద సరైన పత్రాలు లేని రూ.1.62 లక్షలను అక్కన్నపేట ఎస్సై తాండ వివేక్ పట్టుకొని ఎన్నికల అధికారులకు అప్పగించారు. రూ.50 వేలకు మించి వాహనాల్లో పట్టుకెళ్తున్న డబ్బుకు సరైన లెక్క పత్రాలు చూపించాలని సీఐ కిరణ్ తెలిపారు.

మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-నంగునూరు

నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా గురువారం సాయంత్రం పాలమాకుల, నంగునూరు మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు, నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఎస్సై మోహన్ రెడ్డి, బీఎస్ఎఫ్ ఆఫీసర్ జేకె. స్యాగ్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్



నవ తెలంగాణ
నర్సాపూర్

నర్సాపూర్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి, కోడలు బిఆర్ఎస్ పార్టీ మహిళ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు సుహసిని రెడ్డి ,ఆమె కుమారుడు చిలిపి చెడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి తోపాటు బిఆర్ఎస్ పార్టీ మెదక్ టిఆర్ఎస్వి అధ్యక్షులు సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కృష్ణ గౌడ్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం ఢిల్లీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే ,టిపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి లా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

రైతుబంధు నిలిపి వేయాలనే ఫిర్యాదు పట్ల నిరసనలు

నవతెలంగాణ-కొండాపూర్

రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ వినతిపత్రాన్ని ఇవ్వడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం నిరసన చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్ మాట్లాడుతూ.. రైతులకు పెట్టుబడి సాయంగా వస్తున్న రైతుబంధు వారికి ఎంతో అండగా నిలుస్తున్నదని.. అలాంటి సాయాన్ని నిలిపివేయాలనడం సరికాదన్నారు. అన్న దాతకు అండగా నిలవాల్సింది పోయి.. వారిని ఇబ్బందులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి పాండు రంగం, వైస్ ఎంపీపీ రామచంద్రయ్య,పల్లె రాందాస్, నాగయ్య,గోవర్ధన్ రెడ్డి, రుక్మద్దీన్, కే.పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలు షురూ..!

(మొదటి పేజీతరువాయి)

మేరకు రానున్నాయి. ఖరీఫ్ ధాన్యం మార్కెట్లకు వస్తున్నందున అధికారులు కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని గుర్తించడమే కాకుండా ఇప్పటికే కొన్నింటిని లాంచనంగా ప్రారంభించారు. మెదక్ జిల్లాలో అధ్యతికంగా వరి సాగైనందున ఎక్కువ మొత్తంలో ధాన్యం మార్కెట్‌కు రానుంది. ఆ మేరకు కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో 392 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేస్తున్నారు. ఐకేపీ నుంచి 103, పీఏసీఎస్‌ల నుంచి 272, సీడీఎంఎస్ 10, ఎఫ్‌పీఓ 7 కేంద్రాల్ని ఏర్పాటు చేయనున్నారు. సంగారెడ్డి జిల్లాలో మార్కెట్‌కు వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 208 కేంద్రాల్ని పెట్టనున్నారు. సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా 412 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేయనున్నారు. మూడు జిల్లాల్లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొననున్నారు.

సజావుగా సాగేందుకు ఏర్పాట్లు

ధాన్యం పండించిన రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు జిల్లాల్లోనూ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం చేశారు. ధాన్యం కొనుగోళ్ల కోసం అవసరమైన కేంద్రాల్ని ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన గన్నీ బ్యాగ్సను అందుబాటులో ఉంచుతున్నారు. అదనంగా కావాల్సిన వాటిని తెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఖరీఫ్ ధాన్యం తేమతో మార్కెట్‌కు తీసుకురానున్నారు. దీంతో తేమ శాతం తగ్గేందుకు వీలుగా ధాన్యాన్ని ఆరబోసుకోవాలి. అందుకు అవసరమైన తార్పాలిన్లను పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్నారు. అదే విధంగా మార్కెట్లలో మంచినీటి వసతి, హమాలీలు, ధాన్యం రవాణా కోసం లారీలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించింది. ఎ గ్రేడ్ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2203, సాధారణ రకం ధాన్యానికి రూ.2183 చొప్పున మద్దతు ధర ఇవ్వనున్నారు. తేమ శాతం అధికంగా ఉండకుండా రైతులు ధాన్యాన్ని ఆరబోసుకుని తీసుకురావాలని సూచిస్తున్నారు

కాంగ్రెస్‌కు కంచుకోట

(మొదటి పేజీతరువాయి)

జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ వరుస విజయాలకు బ్రేక్ పడింది. ఆ ఎన్నికల్లో టిడిపికి చెందిన చెంగల్ బాగన్న 37 వేల మెజార్టీతో గెలుపొంది కాంగ్రెస్ పార్టీ కంచుకోటను బద్దలు కొట్టి రికార్డ్ నెలకొల్పారు. 1999, 2004లలో కాంగ్రెస్‌కు చెందిన ఎండి ఫరీదుద్దీన్ గెలుపొందారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వివిధ శాఖలకు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కూడా ఫరీదొద్దీన్ పని చేశారు. 2009 ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీకు రిజర్వుడ్ కావడంతో కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి గీతారెడ్డి 2009, 2014లో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో మాత్రం టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో పరాజయం చవి చూసారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి చెందిన కె.మాణిక్‌రావు 34 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొంది కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్రకు అడ్డుకట్ట వేశారు. ఈ విధంగా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి 15సార్లు ఎన్నికలు జరుగగా 13 సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. రెండుసార్లు మాత్రమే ఇతర పక్షాలు గెలుపొందాయి. వీటిలో ఒకసారి టీడీపీ, టీఆర్ఎస్ చెరోసారి గెలుపొందాయి. ప్రస్తుత అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కె.మాణిక్‌రావు గెలుపు అనంతరం కాంగ్రెస్ పార్టీ కొంత డీలా పడింది. అనంతరం పుంజుకుని తరువాత జరిగిన ఎన్నికల్లో సత్తా చాటింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లలో సగానికిపైగా ఓట్లు సాధించినా, అనంతరం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మాత్రమే ఆధిపత్యం ప్రదర్శించింది. 2019 మార్చిలో జరిగిన ఎంపీటీసీ, జీడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 4 ఎంపీపీలను, 3 జెడ్పీటీసీలను సాధించి కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి నిలబెట్టుకుంది. అధికార బీఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికలప్పుడు ఉన్నంత బలం ప్రస్తుతం లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీఆర్ఎస్‌లో పలువురి వైఖరి కారణంగా రోజు రోజుకు అసంతృప్తి పెరిగిపోతోందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీ అధ్యక్షుల్లో ఒకరిద్దరు మినహా మిగితావారు అసంతృప్తిగా ఉన్నారనే కామెంట్స్ వినపడితున్నాయి. ఏ దశలోనూ పార్టీ నాయకుల ముద్ర లేకపోవడం, అధికారిక వర్గాల్లో కొందరి మాటే చెల్లుబాటు కావడం లాంటి విషయాలు పార్టీ వర్గాల్లో స్తబ్దత నెలకొనేలా చేస్తోందనే ఆరోపణలున్నాయి. ఇది గ్రహించిన అధిష్టానం మాజీ మంత్రి ఎండి ఫరీదొద్దీన్ తనయుడు మహమ్మద్ తన్వీర్‌కు టీఎస్ ఐడీసీ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన నరోత్తంకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవులను కట్టబెట్టి కార్యకర్తలను సమన్వయ పరిచేందుకు దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. నియోజకవర్గం బ్రదర్స్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్‌ను నియమించడంతో చైర్మన్లు మహమ్మద్ తన్వర్, నరోత్తములతో పాటు డీసీఎంఎస్ చైర్మన్‌తో కలిసి నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలను సమన్వయ పరచడంతో పాటు అభ్యర్థి కే.మాణిక్యరావు విజయానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖరరావుకు టికెట్ కేటాయించారు. చంద్రశేఖర్ తనకంటూ ప్రాధాన్యతను చాటుకొని నియోజకవర్గంలో ప్రణాళిక ప్రకారం ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పర్యటనలు పూర్తి చేయడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఉరకలేస్తోంది. జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ పరిస్థితి నామ మాత్రమే అని చెప్పొచ్చు. ఉనికి కోసం పోరాటం తప్ప పెద్దగా ప్రభావిత శక్తి కాకపోవడం గమనార్హం. బీజేపీ విషయంలో గత 1994 నుంఇ 2018 వరకు అసెంబ్లీ స్థాయిలో పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. 1994లో హైద్రాబాద్ ప్రాంతానికి చెందిన సగ్గాఫ్ బీజేపీ తరపున పోటీ చేస్తే పోలైన ఓట్లలో కేవలం వెయ్యి ఓట్లలోపే పోలయ్యాయి. 1999, 2004, 2014లలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేయలేదు. 2009లో ఎవరితో పొత్తు లేకపోగా, ఆ ఎన్నికల్లో పార్టీ తరపున రంగంలో ఉన్న రాజకుమార్‌కు మూడు వేల పై చిలుకు ఓట్లు పోలయ్యాయి. 2018లో పార్టీ తరపున పోటీ చేసిన జంగం గోపికి 20 వేల మేర ఓట్లు పోలైంది. ఈ ఎన్నికల్లో మాత్రమే నియోజకవర్గ స్థాయిలో ఓ స్థాయికి చేరుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల నుండి ఇప్పటి వరకు రాజకీయంగా బలపడటానికి బీజేపీ నాయకులు పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం సైతం జహీరాబాద్ నియోజకవర్గంలో పార్టీ ఎదిగేందుకు ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. ఉన్న నాయకులలోనే అభిప్రాయ బేధాలతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పార్టీ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థి విషయానికి వస్తే జహీరాబాద్ నియోజకవర్గం 2009 లో ఎస్సీ లకు రిజర్వుకావడంతో బీజేపీ తరపున పోటీ చేసే అభ్యర్థులు ఎవరు దాదాపుగా ఈ నియోజకవర్గ పరిధిలో లేరనే చెప్పాలి. ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులనే ఇక్కడి నుండి రంగంలో దింపే అవకాశం ఉంది. ఇక రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి తరపున రంగంలో ఉండేందుకుగాను హైదరాబాద్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ ఉప ముఖ్యమంత్రి అరిగే రామస్వామి మనుమడు అరిగే మధుసూదన్, హైదరాబాద్ లోని కార్వాన్ చెందిన బీజేపీ నాయకుడి పేర్లు వినపడ్డాయి. ఇటీవల మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా గత 2018 ఎన్నికల్లో ఇక్కడి నుండి బిజెపి అభ్యర్థి గా పోటీ చేసిన జంగం గోపిపై పార్టీ క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి బహిష్కరించడంతో ఒక్కసారిగా సమీకరణాలు మారిపోయాయి. పార్టీలో మూడు నెలల క్రితం బీఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరిన చింతల్ ఘాట్ సుధీర్ కుమార్ పేరుతో పాటు, రెండు రోజుల క్రితం పార్టీలో చేరిన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ తమ్ముడు రాం చందర్ , సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ లు సైతం బీజేపీ అభ్యర్థులుగా పేర్లు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గ నుంచి రాబోయే ఎన్నికల్లో ఈ రాజకీయ పక్షాలే కాకుండా సీపీఐ(ఎం), సీపీఐ, వైఎస్ఆర్టిపి, బీఎస్పీ, ఆమ్ ఆద్మీ, లోక్ సత్తా లాంటి పార్టీలతో పాటు పలు చిన్నా చితకా పార్టీలు పోటీ చేయొచ్చు. ఆయా పార్టీలు తీసుకునే ఓట్లను బట్టి ప్రధాన రాజకీయ పార్టీల గెలుపోటములు ఉండొచ్చు.

పేకాట స్థావరం పై దాడి



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడి చేశారు. కొడగండ్ల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై పోలీసులు దాడి చేయగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 54, 835 లను, రెండు మోటార్ సైకిళ్లను, రెండు కార్లను, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారంతా కొడకండ్ల గజ్వేల్ ప్రాంతాలకు చెందిన వారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఫామ్ హౌస్‌లలో, ఇళ్ళల్లో లేదా బహిరంగ ప్రదేశంలో పేకాట, జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. పేకాట, జూదం, వంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలాల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, చదువుపై దృష్టి సారించే దిశగా శుక్రవారం 'సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని' ప్రారంభించిందన్నారు. దసరా కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 వేలకుపైగా బడుల్లో ఈ పథకాన్ని ప్రారంభించగా పకడ్బందీగా అమలు చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం లో పలు పాఠశాలలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా మొత్తం రూ.23 లక్షలకుపైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది ప్రతిరోజూ ఉదయం 9.30 గంటలకు అల్పాహారం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని తద్వారా డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని గురువారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి విధ్యార్థులతో మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచే దిశగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం మానవీయ ఆలోచనకు ధన్యావాదాలు తెలుపుతున్నమన్నారు.

హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపుకు యువకులు కృషి చేయాలి

నవతెలంగాణ-కోహెడ

రానున్న ఎన్నికలలో హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపునకు యువనాయకులు, సోషల్‌మీడియా ఇంఛార్జీలు ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తనయుడు వొడితెల ఇంద్రనీల్, బోయిన్‌పల్లి ప్రతీక్‌రావులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా, విద్యార్థి విభాగం, యువ నాయకుల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సోషల్‌మీడియా కీలక పాత్ర పోషించాలని, కాంగ్రెస్, బీజెపీ పార్టీ నాయకుల ప్రలోభాలకు ప్రజలు తలొగ్గకుండా చూడాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గత తొమ్మిదేండ్ల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయని వాటిని ప్రజలకు చేరువయ్యేలా చూడాలని సూచించారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజలతో మమేకమై ఉండే ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను హ్యాట్రిక్ సాధించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, యూత్ అధ్యక్షుడు జాలిగాం శంకర్, నాయకులు పెరుగు నరేందర్‌రెడ్డి, తిప్పారపు నాగరాజు పాల్గొన్నారు.

రాంపూర్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ప్రారంభించారు. గురువారం రాంపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం శివాలయంలో కొబ్బరికాయలు కొట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచారం మొదలు పెట్టాలంటే మెదక్ నియోజకవర్గానికి ఈశాన్య దిక్కున ఉన్న నిజాంపేట మండలంలోని రాంపూర్ గ్రామం నుంచే ఎన్నికల ప్రచారం మొదలు పెడతారు. అందులో భాగంగానే ప్రచారం ప్రారంభించారు. గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి జిందాబాద్, సీఎం కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ డప్పు సప్పులతో ఆటలాడుతూ పూల వర్షం కురిపించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జెడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు తనను ఆశీర్వదించి గెలిపించిన రాంపూర్ గ్రామస్తులందరికీ రుణపడి ఉంటానన్నారు. తనను మీ ఆడబిడ్డగా భావించి గెలిపిస్తూనే ఉన్నారు. గతంలో తెలంగాణలో ఎక్కడ చూసినా కరువు ప్రాంతాలే అని తెలంగాణ ఏర్పడిన తర్వాతనే అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంటారెడ్డి తిరుపతిరెడ్డి,ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు అందే కొండల్ రెడ్డి, పప్పుల బాపిరెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమర సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనపురం ఆనకట్ట ఎంత ఎత్తు పెంచారో చూపుతారా !

మెదక్ నియోజకర వర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్

నవతెలంగాణ-పాపన్నపేట

ఘనపురం ఆనకట్ట ఎత్తు ఎంత పెంచారో 48 గంటల్లోగా చూపాలని మెదక్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ డిమాండ్ చేశారు. గురువారం పాపన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంచేందుకు నిధులు మంజూరి చేశారని చెబుతున్నారన్నారు. కనీసం ఒక ఇంచు మందమైనా. ఎత్తు పెంచారా అని అడిగారు. ఒక్కరిద్దరికి దళిత బంధు, డబుల్ బెడ్ రూంలు ఇచ్చి చేతులెత్తేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి ప్రత్యర్థికి డిపాజిట్ గల్లంతు చేయాలని కోరారు అనంతరం కొత్తగా పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కొత్తపల్లి సొసైటీ



డైరక్టర్ కిషయ్య, ఆత్మ కమిటీ డైరక్టర్ పద్మా రావు, భూమయ్య, మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు నరేందర్ గౌడ్‌తో పాటు సుమారు వెయ్యి మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ- తూప్రాన్ రూరల్/ మనోహరాబాద్

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ ప్రజలను ఆదుకుంటున్నారని అలాంటి సీఎంను తిరిగి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జెడ్పి చైర్‌పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని అగ్రహారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ జి.ఎలక్షన్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుంచి పోటీ చేసి సీఎం పాలనను కొనసాగిస్తున్న కేసీఆర్‌ను గెలిపించుకునే బాధ్యత మనదేనన్నారు. మనమంతా గజ్వేల్ నియోజకవర్గంలో ఉండడం మన అదృష్టమన్నారు. ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాల కృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రేణుక ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు శివగోని పెంటా గౌడ్, కళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండారు బిక్షపతి, నాయకులు బండి నరేందర్ గౌడ్, అంబపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ

నవతెలంగాణ-వెల్దుర్తి



పీఏసీఎస్ ఆధ్వర్యంలో గాగ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ వెంకట లక్ష్మి గురువారం ప్రారంభించారు. మండల పరిధిలో వెల్దుర్తి, ఉప్పులింగాపూర్, బండ పోసాని పల్లి, శెట్టిపల్లి, గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీఓ విగ్నేశ్వర్, పిఎసి ఎస్ సీఈఓ సిద్దయ్య, జిల్లా సహకార శాఖ మానిటరింగ్ అధికారి యాకూబ్అలితో కలిసి ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దళారులకు దాన్యం విక్రయించి నష్టపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లారీల కొరత లేకుండా చేస్తామన్నారు.

అదుపు తప్పి స్థంభాన్ని ఢీ కొట్టిన కారు

తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధిలో వర్షా కాలంలో రెండు నెలల్లో పది రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇక రోడ్డు ప్రమాదాలు ఆగిపోయాయనుకుంటున్న తరుణంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని కుటుంబ సభ్యులైన నలుగురు పెద్దలు ఇద్దరు చిన్నారుల బాసర సరస్వతీ ఆలయాన్ని సందర్శించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో మండల పరిధిలోని జాతీయ రహదారి 44పై కాసులాపూర్ గ్రామం వద్ద గల ట్రక్ పార్కింగ్ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు డ్రైవర్ అజాగ్రత్త, అతివేగం వల్ల అదుపు తప్పి డివైడర్ పైన అమర్చిన సోలార్ వీధి దీపం స్థంభాన్ని ఢీకొట్టి పల్టీ కొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగానే ఉన్న అదృష్టవశాత్తూ ప్రయాణికులందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

భద్రత దృష్ట్యా పోలీసు కవాతు

మెదక్ డిఎస్పి ఫణీంద్ర



నవతెలంగాణ-పాపన్నపేట

త్వరలో జరగబోయే ఎన్నికల సమయంలో ప్రజల భద్రతే లక్ష్యంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు మెదక్ డిఎస్పి ఫణీంద్ర వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేట తోపాటు మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్ పేట్, మల్లంపేట, కొడపాక, పాత లింగపల్లి గ్రామాలలో గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున సిఆర్పిఎఫ్, సివిల్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెదక్ జిల్లాలో రెండు కంపెనీల పోలీసు బలగాలు వచ్చాయని మెదక్‌లో ఒక కంపెనీ, నర్సాపూర్లో ఒక కంపెనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి , వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు పెద్ద ఎత్తున పోలీసు బలగాలు ఈ కవాతులో పాల్గొన్నాయి.



నవతెలంగాణ-కొల్చారం

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పోలీసు బలగాలు మండల కేంద్రం కొల్చారంతోపాటు పైతర, రంగంపేట గ్రామాల్లో ప్రధాన వీదులగుండా కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా మెదక్ రూరల్ సీఐ విజయ్, ఎస్ఐ మహ్మద్ గౌస్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు ప్రజలకు భద్రత కల్పిస్తారని, ప్రజల్లో ఆలోచన కల్పించాలనే ఉద్దేశంతో సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్ బి) బలగాల కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సౌందర్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-నార్సింగి : కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకున్నదని జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి అన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మానిక్ రావు థాక్రే రైతు బంధు నిధులు ఆపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాయడం పట్ల మండిపడ్డారు.

మొదటి రోజే నిరసనలు

దళిత బంధు, రైతు రుణమాఫీపై నిలదీసిన మహిళలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

బీఆర్ఎస్ పార్టీ మొదటి రోజు మండలంలోని అగ్రహారం గ్రామం నుంచి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాగా గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో నాయకులకు నిరసనలు, నిలదీతలు ఎదురయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ నిర్వహిస్తున్న ప్రచారంలో గ్రామానికి చెందిన మహిళలు ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ తమకు ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదన్నారు. వడ్డీలు కట్టలేని పరిస్థితి ఏర్పడుతుందని నాయకులను నిలదీశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఉద్ధరిస్తామని చెప్పుకుంటూ దళిత బందును ప్రకటించిందని గ్రామంలో 20 మంది వరకు దళితులం ఉన్నామని ఒక్కరికే కేటాయించడంతో తామంతా ఏం కావాలని దళితులు నిరసన వ్యక్తం చేశారు. దాంతో జడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్, రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజులు ప్రభుత్వం



అందరినీ ఆదుకుంటుందని విడతలవారీగా అందరికీ సంక్షేమ పథకాలు లభిస్తాయని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్ ఉంటేనే అందుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వారికి నచ్చ చెప్పారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఉపసర్పంచ్ ఆంజనేయులుల ఆధ్వర్యంలో సుమారు 50 మంది ముదిరాజులు కలిసి ఈటెల జిందాబాద్ బీజేపీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి ప్రచారంలో గందరగోళం సృష్టించారు. కేసీఆర్ ముదిరాజులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, తామంతా ఈటెల రాజేందర్‌కు మద్దతు తెలుపుతున్నట్టు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముదిరాజు పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్ పాలనే



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఖతమని, మళ్లీ బీఆర్ఎస్ పాలనే వస్తుందని ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని బోనాల, పులిమామిడి కిస్టాపూర్, ఇబ్రహీంపూర్, రుక్మాపూర్ గ్రామాలలోని దేవాలయాల్లో ఆయన గురువారం పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామాలలో అన్ని కులాల వారు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. గ్రామాలలో అన్ని వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ కేసీఆర్ రైతుల కోసం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నారన్నారు. రైతన్నలు వరి పంటలు సమృద్ధిగా పండించుకొని సంతోషంగా ఉంటున్నారన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఏమీ అభివృద్ధి చేయకుండానే మాటలతో పబ్బం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్, సీనియర్ జర్నలిస్టు నాయిని రాజగోపాల్, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అల్పాహారం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల, రోషిని పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, ఎంఈవో బుచ్చానాయక్‌లు ప్రారంభించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అల్పాహార కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓపెన్ హౌస్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ మధుసూదన్ గౌడ్ పోలీస్ స్టేషన్ పనితీరును, చట్టాల వినియోగం గురించి వివరించారు. పోలీస్ స్టేషన్లో లాకప్‌లను రైటర్ గదిని ఎస్ఐ కార్యాలయం, పోలీస్ సిబ్బంది పని తీరును విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MACT CUM III ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD, TELANGANA
O.P.NO 2047 OF 2022

Between:
Dodi. Babu & Others ....Petitioner
AND
Baindla Ballaiah & Another ...Respondents

1.Baindla Ballaiah S/0 Baindla Narsaiah , Age: 64 years. Occ: TVS XL Rider cum Owner, R/o 1-90/1, Pamulaparthi, .wargal, Siddpet - 502279 ...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V Act

Please take notice that the above O.P, stands posted to :30-10-2023 for your appearance, you are required to appear before Hon'ble Court at 10: 30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C. SATISH KUMAR REDDY
ADVOCATE
PlotNo : 361143-125/36
Shasathinagar Colony, Uppal,
Hyderabad-39
Cell:9440039530

నవతెలంగాణ

చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన అడిషన్ కలెక్టర్



నవతెలంగాణ-తొగుట


అసెంబ్లీ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామ చెక్ పోస్ట్ ఏర్పాటు కోసం బుధవారం రాత్రి అడిషనల్ కలెక్టర్, దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఎన్నికలు ముగిసే వరకు చెక్ పోస్ట్ వద్ద ఉన్న సిబ్బందికి, తాగునీరు తదితరుల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ కమలాకర్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీధర్, ఏవో మోహన్, పంచాయతీ కార్యదర్శులు నర్సింగ్‌రావు, రాములు, వేలాద్రి ఉన్నారు.

దూళిమిట్ట కురుమ సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మద్దూరు

దూళిమిట్ట కురుమ సంఘం మండల కమిటీని సిద్దిపేట జిల్లా కురుమసంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య గురువారం ప్రకటించారు. కురుమసంఘం ఉపాధ్యక్షులుగా శీవల్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాగుల సంపత్, సంయుక్త కార్యదర్శిగా చెవ్వల్ల తిరుపతి, కోశాధికారి పరిది కనకరాములు, సహాయ కార్యదర్శి కొలుపుల బాల నరసయ్య, సలహాదారులుగా బర్మా యాదయ్యలతో మండల కమిటీని ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దూళిమిట్ట కురుమ సంఘం మండల అధ్యక్షులు బర్మా రాజ మల్లయ్య పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిన గూడెం బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ శ్రేణులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కి చెందిన మంకాల బాబు, నర్సయ్య, ముత్తయ్య, చంద్రయ్య, కనుకయ్య, అనిల్, సతీశ్, ప్రవీన్, సంపత్, లక్ష్మన్, వెంకటేశ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, గూడెల్లి ఐలయ్య, బోనాల ఐలయ్య పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్డులో జనగామ రోడ్డుపై గురువారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఫోర్స్ బీఎస్ఎఫ్ వారి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.

అభివృద్ధి సంక్షేమం కేసీఆర్ లక్ష్యం



మున్సిపల్ ఛైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఛైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇస్తున్నామని, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపించేస్తున్నామన్నారు. అన్ని సామాజిక వర్గాలు ఆత్మగౌరవంతో బతుకుతున్నాయని ఇవి కేసీఆర్ తోనే సాధ్యమైంది అన్నారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ముందు వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని వెళ్లిపోతారని ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం గజ్వేల్‌లోనే ఉంటారని ఆయన పేర్కొన్నారు. బయట వాళ్ళు వచ్చి ఇక్కడ పోటీ చేయడం కాదని అభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ నాయకులు స్థానిక ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులు కౌన్సిల్ సభ్యులు ఏకతాటిపై నుండి పార్టీ విజయానికి కృషి చేస్తారని ఆయన అన్నారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో పోటీపడి ముందుకు వెళుతుందన్నారు. నవంబర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ఇప్పుడు చెప్పే మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీజేపీకి అధికారం వచ్చేది లేదని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లేవని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు గ్యారెంటీ కేసీఆర్ ఒక్కరేనని అన్నారు.

ఆరెపల్లిని కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి, దాచారం గ్రామాలకు చెందిన బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొలిపాక రాజు, దళితమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దీటీ రాజు గురువారం మానకొండూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆరెపల్లి గెలుపుకు శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ బోగస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్, బీజేపీ బోగస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చేర్యాల మండల పరిధిలోని వేచరేణి, తాడూరు, చిట్యాల, దానంపల్లి, గుర్జకుంట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం అందించని 24 గంటల నిరంతర విద్యుత్ తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ అందిస్తున్నాడన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటే, ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మాయమాటలు చెబుతూ రాబోయే ఎన్నికల్లో గద్దెనెక్కాలని చూస్తున్నారని, ఆ పార్టీలు చెప్పే బోగస్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. గత 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల, ధూల్మిట్ట మండల ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మల్లేశం, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, వేచరేణి, చిట్యాల, దానంపల్లి, గుర్జకుంట సర్పంచ్ ఏసునూరి దుర్గయ్య, ఎర్రబెల్లి రామోహన్ రావు, బుర్ర సరిత-శ్రీనివాస్ గౌడ్, పుర్మ మమత-రాంరెడ్డి, తాడూరు ఉపసర్పంచ్ ఈరు లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, రాష్ట్ర నాయకులు ఉళ్ళెంగల ఏకానందం, ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ తాటికొండ సదానందం, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివద్ధి చేస్తా



నవతెలంగాణ-కోహీర్

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే.. అభివద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్నా.. మీ కోసం' కార్యక్రమంలో తన న్ ్రగా వ ం వె ై న మండలంలోని రాజనెల్లిలో అలాగే గురుజువాడ, మద్రి, మాచిరెడ్డిపల్లి పిచార్యాగడి, న్యూ పిచారగడి తండా, ఓల్డ్ పిచార్యాగ తండా గ్రామాల్లో నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెల్సుకున్నారు. కమీషన్లు, కలెక్షన్లే ధ్యేయంగా దోచుకుంటున్న బీఆర్ఎస్ అవినీతి పాలనకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ తన పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కరని విమర్శించారు. వారిని గ్రామాలనుంచి తరిమికొడుతున్నారని.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎ. చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంలింగా రెడ్డి, ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ రాందాస్ ఎంపీటీసీలు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ వార్

- సోషల్ మీడియా వేదికగా విమర్శలు
- ఫేస్ బుక్ వాట్సప్ గ్రూపుల్లో అభ్యంతరకర వ్యాఖ్యలు
- హద్దుమీరుతున్న అభిమానం



నవతెలంగాణ - మెదక్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పొలిటికల్ వార్ తారా స్థాయికి చేరుకున్నాయి. ఫేస్ బుక్, వాట్సప్ గ్రూపుల్లో ఆయా పార్టీల నాయకుల మధ్య జోరుగా చర్చలు జరుగుతున్నాయి. బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థుల పై ఉన్న అభిమానంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం హద్దులు మీరుతున్నాయి. రాజకీయ పార్టీ నేతల కౌంటర్లతో గ్రూప్ సభ్యులకు అంతరాయం కలగడమే కాకుండా అడ్మిన్ లు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

మెదక్ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అధిష్టానం టిక్కెట్ కేటాయించగా, కాంగ్రెస్ అభ్యర్థిగా మాల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కుమారుడు ఎంఎస్ఎస్ఓ ఛైర్మెన్ మైనంపల్లి రోహిత్ రావు బరిలో నిలిచారు. మెదక్ నియోజకవర్గం పై పట్టున్న అభ్యర్థులిద్దరూ గత కొంతకాలంగా ప్రజాక్షేత్రంలో పోటా పోటీగా పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కృషి చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇరు పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు, నాయకులు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. ఆయా పార్టీల సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోలను, అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేసెందుకు కృషి చేస్తున్నారు. ఫేస్ బుక్, వాట్సప్ గ్రూపుల్లో ఎవరికి వారు తమ అభ్యర్థుల పై ఉన్న అభిమానాన్ని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మెదక్ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మాదేవేందర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ నేతలు గ్రూపుల్లో పోస్టులు పెడుతుంటే ప్రత్యర్థి వర్గం అయిన కాంగ్రెస్ నేతలు పదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని, మున్సిపల్ ఛైర్మెన్ పదవిని అమ్ముకొని ఉద్యమకారులను మోసం చేశారని కౌంటర్ ఇస్తున్నారు. అలాగే మైనంపల్లి హన్మంతరావు మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందని, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ స్వచ్ఛంద సంస్థ పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, మెదక్ ప్రజలు ఈ సారి మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు గ్రూపుల్లో చేస్తున్న పోస్టులకు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ కొబ్బరికాయ కొట్టిన పరిస్థితి లేదని కౌంటర్ ఇస్తున్నారు. ఇలా ఎవరి గొప్పలు వారు చెప్పుకుంటూ చేస్తున్న చర్చలు హద్దులు మీరుతున్నాయి. గ్రూపుల్లో సరదాగా మొదలవుతున్న వాదనలు చివరికి విద్వేషాలకు, ఘర్షణ వాతావరణానికి కారణమవుతున్నాయి. డిసెంబర్ 3 తర్వాత సంగతి చూస్తామని ఎవరికివారు గెలుపు పట్ల ధీమా వ్యక్తం చేస్తూ హెచ్చరికలు చేసుకుంటున్నారు. మా పద్మ మేడం గెలిచిన తరువాత మీకు ఏదైనా పదవి ఇప్పిస్తా, పని ఇప్పిస్త అని బీఆర్ఎస్ నేతలు చెప్తుంటే, మా రోహిత్ సార్ గెలిచిన తరువాత మీకు ఏదైనా పదవి ఇవ్వమని రికమెండ్ చేస్తా అని కాంగ్రెస్ నేతలు బదులిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇరు పార్టీలకు సంబందించిన నేతలు విమర్శలు, ప్రతి విమర్శలు చేస్తూ సంభాషిస్తున్న తీరు పట్ల గ్రూపు సభ్యులు, నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రూపుల్లో న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలను, నాయకులను గ్రూప్ ల నుంచి తొలగించాలని, లేదా అలాంటి మెసేజ్ లను కట్టడి చేయాలనే అభిప్రాయాలు సభ్యులు, నెటిజన్ల నుంచి వస్తుండటంతో అడ్మిన్ లు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే పలు గ్రూపులను లాక్ చేయగా ఇతర గ్రుపుల్లోనూ ఇరు వర్గాల వాదనలు వినిపిస్తున్నాయి.

ముదిరాజులకు మొండి చేయి చూపిన కేసీఆర్



నవ తెలంగాణ -రాయపోల్

రాష్ట్రంలో 119 ఎమ్మెల్యే సీటులో ఒక్క సీటు కూడా ముదిరాజులకు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్‌కి రాబోయే ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని మరొక్కసారి అవకాశం కల్పిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఉదయపూర్, గొల్లపల్లి, రామారం, సయ్యద్ నగర్ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజ్ కుటుంబాలు ఉంటే ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వని బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ముదిరాజులవి 60 లక్షల ఓట్లు ఉంటే మీకు చేప పిల్లలు ఇస్తామని చెప్పడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట గౌడ్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పాల రవీందర్ గౌడ్, ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, నాయకులు రాజా గౌడ్, మన్నే ఆంజనేయులు, సత్యపాల్ రెడ్డి, తలారి నర్సింలు, ఉపసర్పంచ్ తూర్పు లక్ష్మణ్, నీల స్వామి, ప్రభాకర్ రెడ్డి, సమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని గట్లమాల్యాల గ్రామ మధిర గ్రామంలో సంతోష్‌నగర్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయింది. గురువారం నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన సందర్భంగా మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతగా గ్రామంలోని ప్రతి ఒక్క ఓటు వేసి భారీ మెజారిటీతో గెలవడం కోసం తమ వంతుగా ఓట్లన్ని వేస్తామన్నా రు. తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకి, అభివృద్ధి ప్రధాత హరీశ్‌రావుకే అని స్పష్టం చేస్తూ సంతోష్ నగర్ గ్రామ ప్రజలు ఏకతాటికి వచ్చి ఏకగ్రీవం తీర్మానంను మండల నాయకులకు అందించారు. ఊరంతా హరీశ్‌రావు వెంటే ఉంటామంటూ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘము ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాలచారి, మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్లు వేముల వెంకట్ రెడ్డి, రాగుల సారయ్య, ప్రణాళిక సంఘము సభ్యులు దువ్వల మల్లయ్య, గట్లమాల్యాల గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, ఉప సర్పంచ్ అన్మాస్ ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ రేకులపల్లి వెంకట్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు సందబోయిన శ్రీకాంత్ యాదవ్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు గోవిందారం రవి, కార్మిక విభాగం మండల అధ్యక్షులు గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు ఎర్ర బాబు, రైతుబంధు కోఆర్డినేటర్ ఇంగే నరేష్, వార్డు సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మహాభారత యుద్ధం జరగబోతుంది

పేదల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కేసీఆర్
నాయకులు, కథానాయకులు కార్యకర్తలే
డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగరు
గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్



నవతెలంగాణ-వర్గల్

గజ్వేల్‌లో మహాభారత యుద్ధం జరగబోతుందని, కౌరవులకు, పాండవులకు జరుగుతున్న యుద్ధంలో అంతిమ విజయం పాండవులదేనని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. గజ్వేల్ ప్రజలు చైతన్యవంతులని , డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలకు లొంగదీసుకుంటామని భావిస్తే అది వారి భ్రమే అవుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం వర్గల్ శ్రీ విద్యాసరస్వతి ఆలయం వద్ద ఈటల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కార్యక్రమానికి రాకుండా అధికార పార్టీ నేతలు గ్రామాల్లో అడ్డుకుంటున్నట్లు సమాచారం ఉందని, చైతన్యవంతులైన గజ్వేల్ ప్రజలను ఎంతో కాలం ఇక మభ్యపెట్టలేరని అన్నారు. గజ్వేల్ అభ్యర్థిగా ప్రకటించిన మొదటి సారిగా అడుగు పెడుతుండడంతో ఇక కేసీఆర్ రోజులు లెక్క పెట్టుకోవాలని అన్నారు. వర్గల్ ప్రాంతంలో 10 ఏండ్ల పాటు ఇళ్ళు, పౌల్ట్రి వ్యాపారం ఉండేదని , వర్గల్ క్షేత్రంతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా డబ్బులు, మద్యం ప్రలోభాలను పాతరేసి ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడుకుంటూ ప్రజలు తనను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటారన్న నమ్మకం ఉందని అన్నారు. ఏ ఇంటికి ఆ ఇళ్లే కథానాయకులు అవ్వాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలని తెలిపారు. పేదల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కేసీఆర్ వేల ఎకరాలను లాక్కొని వారిని అడ్డా కూలీలుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలు ఆపడానికి వారి సొంత డబ్బు కాదని, తనను ఆదరించి ఆశీర్వదిస్తే మీలో ఒకరిగా ఉంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి, బీజేపీ ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుపోయి ప్రచారం నిర్వహించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం స్థానిక ప్రజ్ఞా గార్డెన్‌లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల కౌన్సిల్ సభ్యులు, వార్డు పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తున్నందుకు భారీ మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో ఉన్న పోలింగ్ బూత్‌లో కౌన్సిల్ సభ్యులు వార్డు పార్టీ అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ పథకాలను అమలు తీరును ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు.

ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎన్నికల అనంతరం నిర్వాసితుల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని మంత్రి హరీశ్ హామీ ఇచ్చారని పల్లెపహాడ్ గ్రామస్థులు తెలిపారు. గురువారం మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ నాయకులు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావును కలిశారు. గ్రామ నిర్వాసితుల సమస్య లను మంత్రికి వివరించామన్నారు.సావదానంగా స్పందించి అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కాగానే సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఇంటింటికి తిరుగుతూ ఛైర్మన్ ప్రచారం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని గురువారం ఇంటింటికి తిరుగుతూ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ వొడితల సతీష్ కుమార్ శాసనసభ్యుడుని గెలిపించాలన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవ అందిస్తారని అలాంటి మంచి మనిషికి మనమందరం ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పెరుక భాగ్య రెడ్డి, గుల్ల రాజు, బొజ్జ హరీష్, శ్రీమతి వాల సుప్రజా నవీన్ రావు, మాజీ ఛైర్మన్ సుద్దాల చంద్రయ్య , చిట్టి గోపాల్ రెడ్డి, బండి పుష్ప, ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్ కోఆప్షన్ సభ్యులు, బోజు రవీందర్, బొల్లి శ్రీనివాస్, మేకల వికాస్, కూతాటి విజయభాస్కర్, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆరెస్ మండల పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గురువారం నాడు మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అటవి అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కేసీఆర్ చాలా పనులు చేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు. ఎంపీపీ బాలేశంగౌడ్, జెడ్పిటీసీ సుధాకర్‌రెడ్డి పీఏసీఎస్ ఛైర్మన్ ఇంద్రసేన రెడ్డి, ములుగు డివిజన్ ఆత్మకమిటి ఛైర్మెన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, స్థానిక ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, రైతు మందు మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-కోహెడ

ఈ నెల 29,30 తేదిలలో హైద్రాబాద్ హిమాయత్‌నగర్‌లో ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి చింతకింది కుమార్ అన్నారు. గురువారం మండలంలోని సముద్రాల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నాయని, ఉద్యోగాలు నోటిఫికేషన్లతో యువతను మోసం చేస్తూ ప్రభుత్వాలు కాలం గడుపుతుందన్నారు. ఎన్నికలలో నిరుద్యోగుల చేతిలో బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి చేసే వారికే ప్రజలు పట్టం కట్టాలి



నవతెలంగాణ-తొగుట

ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పే వారిని పక్కకు పెట్టి, అభివృద్ధి,సంక్షేమం చేసే బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పెద్దమాసాన్ పల్లి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచి 3 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఎమ్మెల్యే రఘునందన్ రావు నియోజకవర్గాన్ని చేసిందేమీ లేదని ఆరోపించారు. సిద్దిపేట ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభాకర వర్మ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య, వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరిసేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీసీ మాష్టి సుమలత కనకయ్య, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పి.నారాయణ రెడ్డి, యూత్, సోషల్ మీడియా బాధ్యులు బెల్లె మహేందర్, పన్యాల స్వామిరెడ్డి, మెట్టు వెంకటేష్, నాయకులు బక్క కనకయ్య, పన్యాల ఎల్లారెడ్డి, జయరాంరెడ్డి, బోధాసు ఎల్లయ్య, మాష్టి యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చ గౌడ్, దేవేందర్, మధు సూదన్ రెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు పన్నిన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గురువారం కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపకుడు కత్తి రమేశ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన ఓ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడం, అభివృద్ధి పేరునా ప్రజా ధనాన్ని దోపిడీ చేయడం బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ ఎన్నికల్లో నిస్వార్థపరుడు, ప్రజా సేవ కోసం పరితపిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణను భారీ మేజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోల్లు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మార్కెట్ యార్డులో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సృజన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాల పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోల్లు జరుగుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి లయన్స్ భవన్‌లో అక్యుప్రెషర్ థెరపీ క్యాంపు

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట లయన్స్ భవన్‌లో నేటి నుంచి నవంబర్ 1 వరకు ఆరు రోజుల పాటు ఆక్యుప్రెషర్ థెరపి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, నిర్మల రాణి, కోశాధికారి సుధారాణిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అక్యూప్రెషర్ రీసెర్చ్ అండ్ ట్రీట్మెంట్ సంస్థాన్ వారితో సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్యుప్రేషర్ ట్రీట్మెంట్ క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో థైరాయిడ్ , ఆస్తమా, మోకాలు, కీళ్లు, తల, నడుము, మెడ నొప్పి తదితర నొప్పులకు చికిత్సలు చేస్తారని తెలిపారు. ఆరు రోజుల చికిత్సకు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.200 చెల్లించాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు వైద్యం చేస్తారన్నారు.

ఘనంగా దుర్గా భవాని నిమజ్జనం

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా భవాని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పుర విధుల గుండా అమ్మవారిని డీజే పాటలు, నృత్యాలతో ఊరేగించారు. అంతకు ముందు అమ్మవారి ఆభరణాలు, వస్త్రాలను వేలం పాట వేశారు. అలాగే అమ్మవారి వడిబియ్యం, గాజులు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోల సతీష్ గౌడ్, మద్దూరు శ్రీనివాస్ గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, సాదుల రాజు, అనంతారం నగేష్, తోటహరీష్, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా శీతలాదేవి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ నెల 29వ తేది వరకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, నాంది దేవత ఆహ్వనము, మండపారాధన, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం లాంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రసాదరావు శర్మ తెలిపారు. అలాగే శుక్రవారం ఉదయం పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అనారోగ్య సమస్యతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య



నవ తెలంగాణ దౌల్తాబాద్

అనారోగ్య సమస్య భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన పెద్ద బుల్లి కొమురయ్య (53) రైతు గురువారం ప్రతిరోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. వ్యవసాయ పొలం పక్కనే ఉన్న సాయి మొల్ల కరుణాకర్ వ్యవసాయ పొలం వద్ద ఉరి వేసుకున్నాడు. మృతదేహాన్ని చూసిన కర్ణాకర్ మృతుడి కుమారుడైన కనకయ్యకు శరవాణి ద్వారా సమాచారాన్ని అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చూసేసరికి వేప చెట్టుకు ఉరి వేసుకుని కొమురయ్య మృతి చెందాడు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రైతాంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న రైతుబందును నిలిపివేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు రాసిన లేఖపై మండల బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగంపై కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండలాధ్యక్షులు మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. రైతుబందు సహయాన్ని నిలిపివేయాలని రాష్ట్ర కాంగ్రెస్ రాసిన లేఖను ఎన్నికల కమిషన్ అధికారులు ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.

గజ్వేల్‌కు తరలిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని బీజేపీ మండల అధ్యక్షులు కోదండమ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులు, ముదిరాజ్ నాయకులు మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈటెల రాజేందర్ అంటే ముదిరాజుల్లో చెదరని ముద్ర వేసిన వ్యక్తి అని, బహుజనులకు న్యాయం జరగాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. తరలిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందస్వామి, ఉపాధ్యక్షులు భీమరి గణేష్, కొంతం సుధాకర్, కిసాన్ మోర్చా బత్తుల వెంకటేశం యాదవ్, ఓబీసీ మోర్చా చెక్కల రాజ్ యువ మోర్చా అధ్యక్షులు గుర్రం శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి తిగుల యాదగిరి ఉపాధ్యక్షులు నర్ర రాజకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకు కుమార్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి లంబ నాగరాజ్ ఉన్నారు.

మైనార్టీ మహిళను కించపరిచిన నిందితుడిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సామాజిక ప్రజా సేవకురాలు మైనార్టీ మహిళను సోషల్ మీడియాలో కించపరిచిన బీజేపీ కార్యకర్తను తక్షణ మే అరెస్టు చేయాలని దళిత బహుజన, విద్యార్థి, ప్రజా సంఘాలు కోరారు. గురువారం దళిత బహుజన, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ శ్వేతను కలిసి వినతిపత్రం సమర్పించారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన సామాజిక ప్రజా సేవకురాలు హమ్మద్ సుల్తాన ఉమర్‌ను ఫేస్‌బుక్‌లో తన వ్యక్తిగత ఫోటోను ఉద్దేశించి బీజేపీ కార్యకర్త కోత్తింట్ల సత్యం ఎవరికి ద్రోహం చేద్దామనుకుంటున్నారు దేశానికా దేహానికా అంటూ కించపరిచారని, బీజేపీ కార్యకర్తను అరెస్టు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసుల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 28న నియోజకవర్గ కేంద్రం దుబ్బాకలో ముస్లిం మైనార్టీ, దళిత బహుజన, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు దళిత, బహుజన, మైనారిటీ విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. పోలీస్ కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, పి.శంకర్, మాలల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ కరికె శ్రీనివాస్, పీడీఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కె శ్రీకాంత్, ఏకలవ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం రమేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, సంపత్ పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేసిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ఫిల్టర్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, పూర్వ విద్యార్థులు పత్తి నర్సింలు యాదవ్, సబిత, రాధ, లత, స్వప్న, జిన్నా రమేష్, ఐలేని, కాసిం, బాలరాజ్, పత్తి నర్సింలు, సకినాల పాండు, సింగం ప్రకాష్, నాలపల్లి పరమేష్, చంద్రం గౌడ్, గణేష్, ఎం బాలరాజ్, కే శ్రీనివాస్ తదితరులున్నారు.

సీఎం అల్పాహారం కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం అల్పాహార కార్యక్రమాన్ని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకొని అల్పాహారం తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో అల్పాహారం కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వంశీకృష్ణ, రవి, సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో 60 రోజుల్లో కాంగ్రెస్‌కు అధికారం

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవ తెలంగాణ-గజ్వేల్

ఆరు గ్యారెంటీ పథకాలతో 60 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి మద్దతుగా కార్యకర్తలకు మనోధైర్యం నింపేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామన్నారు. సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నుంచి ఖాళీ చేయించేందుకు ప్రతి కార్యకర్త ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ప్రతి పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్‌కి ఓట్లు పడేలా చూడాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 2500 తోపాటు మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేస్తామని భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, నరేందర్ రెడ్డి, పరుచూరి రాజు, నక్క రాములు, మొనగారి రాజు, వహీద్ ఖాన్ హాజరయ్యారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మందకృష్ణ మాదిగ పాదయాత్ర ఈనెల 28న ప్రజ్ఞాపూర్‌కు చేరుకుంటున్న సందర్భంగా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్ఆర్ఎఫ్ గజ్వేల్ మండలం అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రజ్ఞాపూర్ లోని బెంగళూరు ఎస్సీ కాలనీలో దండోరా నాయకుల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అనేక రకాలుగా పోరాటాలు చేశారని, తుది దశకు చేరుకున్న సందర్భంగా ఈ పాదయాత్రను ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.ఈ సమావేశంలో ప్రజ్ఞాపూర్ బెంగళూరు ఎస్సీ కాలనీ దండోరా నాయకులు డాకని బిక్షపతి, ఈది యాదగిరి, గూండ్ర రామచంద్రం, డాకని నర్సింలు, దుర్గి బాబు, స్వామి, నర్సింలింగం,సాయి నాగరాజు, డాకని అభిలాష్,దుర్గి శివ, డాక ని రాజు, దుర్గి ప్రవీణ్, నర్సి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ రథయాత్రను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 28న జరిగే మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్ఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సామ్రాట్ ప్రకాష్ కోరారు. గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజులలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి, చట్ట బద్ధత కల్పిస్తామని చెప్పి నేటికీ పది సంవత్సరాలు గడుస్తున్న పార్లమెంటులో చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న రథయాత్రను ప్రారంభించి, 28న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో పర్యటించనున్నామని రథయాత్రకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు పెర్క పరుశురాం, కొలిమి మల్లేశం, కందికట్ల రాజు, దాకాని యాదగిరి, దండు శ్రీను, పెర్క ప్రశాంత్, కనకరాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి దాతల చేయూత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీ కార్మికునిగా పనిచేసిన దర్శనం లాలు అనారోగ్య కారణాలతో సెప్టెంబర్ 29న మృతి చెందారు. మృతుని కుటుంబానికి గ్రామంలోని పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేయడానికి భరోసా ఇవ్వగా గురువారం మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు రూ.10 వేలు, మహిళ స్వశక్తి సంఘాల సభ్యులు రూ.11 వేలు, పలువురు దాతలు రూ.24 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుమార్తె సంజన చదువుల నిమిత్తం రూ.5 వేలు నగదు అందజేసి, రూ.40 వేలు ఎస్బీఐ బ్యాంకులో డిపాజిట్ చేసినట్టు సర్పంచ్ తిరుపతి తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ గ్రామస్తుల సమక్షంలో మృతుని కుమార్తెకు అందజేశారు.

మహిళా సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం

మాజీ కౌన్సిల్ సభ్యులు ప్రవంతి శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

మహిళా సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్‌కర్ ప్రవంతి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆమె ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెప్పే మాటలను మహిళలు వినే పరిస్థితి లేదని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారీ మెజార్టీతో కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఆసరా పెన్షన్, రైతు భీమా, రైతు బంధు, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళా సంక్షేమం కోసం పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్‌యే అన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలనకు కేంద్ర బృందం రాక



నవ తెలంగాణ-మద్దూరు

మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు ఈ వారం రోజులలో దూళ్మిట్ట మండల కేంద్రానికి కేంద్ర బృందం రానున్నట్లు, డీఆర్‌డీఏ.పీడీ జయదేవ్ తెలిపారు. గురువారం ధూళ్మిట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉమ్మడి మద్దూరు మండలంలో సాగుతున్న ఉపాధి హామీ పనులపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడి జయదేవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల పరిశీలన కోసం తెలంగాణ రాష్ట్రంలో దూళ్మిట్ట మండలం తో పాటు కరీంనగర్ జిల్లాలోని ఓ గ్రామాన్ని కేంద్ర బృందం ఎంపిక చేస్తున్నదన్నారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులను కేంద్ర బృందం క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. కూలీల సంఖ్య పెంచాలని ఆయన కోరారు. పనులలో పారదర్శకత కోసం రికార్డుల నిర్వహణ అనేది సక్రమంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు ఓబులేసు, సతీష్, ప్లాంటేషన్ మేనేజర్ మహేందర్, ఆరిఫ్, ఈసీ పరశురాములు పాల్గొన్నారు.

ఘనంగా శతకోటి హరేరామ నామ యజ్ఞం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వరదరాజపూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం పూర్వభద్ర నక్షత్రం పురస్కరించుకుని శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శతకోటి హరేరామ నామ యజ్ఞం అఖండ హరేరామ భజన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన హరేరామ హరేకృష్ణ భజనలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో భజన నిర్వహించారు. ఈ సందర్భంగా వరదరాజుపూర్ మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్ సౌజన్యంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్కాకుల నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని, అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్, అభిలాష్, నర్సింలు, బాబిరాజ్, కిష్టయ్య తదితరులున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నంగునూరు : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, రాజగోపాల్ పేట ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మొగిలి మల్లేశం (48) తన కూతురుకు రెండు సంవత్సరాల క్రితం పెళ్లి చేయగా సుమారు 6 లక్షల వరకు అప్పులు కావడంతో అప్పులు ఎలా తీర్చేదని దిగులు చెంది బుధవారం నాడు ఇంట్లో గొడవపడి సిద్దిపేటకు వెళ్లిన మల్లేశం గడ్డి మందు తాగి పడి ఉన్నాడు. దీన్ని గమనించిన ఇరుగుపొరుగు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అతని బుధవారం రాత్రి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్లు తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు రాజగోపాల్ పేట ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

ఆకలినైనా భరిస్తాం..ఆత్మగౌరవాన్ని చంపుకోలేం

బీజేపీ విజయశంకరావ సభలో ఈటెల రాజేందర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : ఆకలినైన భరిస్తాం ఆత్మగౌరవాన్ని చంపుకొని పనిచేయలేమని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయా శంఖారావం సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడారు. తన కార్యక్రమానికి రాకుండా అధికార పార్టీ నేతలు గ్రామాల్లో ప్రజలను అడ్డుకుంటున్నట్లు సమాచారం ఉందన్నారు. గజ్వేల్ ప్రజలు చైతన్యవంతులని, డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలకు లొంగదీసుకుంటామని భావిస్తే అది వారి భ్రమే అవుతుందన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, కర్ణాటక మాజీ ఎమ్మెల్యే రాజకుమార్, గిరివర్ధన్, అశ్వత్థామ రెడ్డి, వెంకటరమణ, రామ్మోహన్, ఆకుల రాజయ్య, ఎల్లారామిరెడ్డి, గురువారెడ్డి, కొప్పెర ప్రసాద్రావు, నలగామ శ్రీనివాస్, పేర్ల శ్రీనివాస్, బండారు మహేష్,ఎలకంటి సురేష్,మనోహర్ యాదవ్, వ గజ్వేల్ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ముదిరాజ్ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని గ్రామ సేవ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద మాసన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి లచ్చవ్వ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సేవ కమిటీ సభ్యులు మృతురాలు కుటుంబ సభ్యులకు రూ.5800 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో కమలానికి ఝలక్..

- మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు శంకర్ యాదవ్
- ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. బీఆర్ఎస్ విజయాన్ని ఆపలేరు : మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో బీజేపీ భారీ ఝలక్ తగిలింది. పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ నాయకులు, మాజీ కార్పొరేటర్, మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు, కుట్రలు చేసినా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని తప్పక సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అయిందన్నారు. కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతీ ఒక్కరు బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని, కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పి కొడతారన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. త్వరలోనే భారీ చేరికలు ఉండబోతున్నాయన్నారు. హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, నగేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అల్గోల్‌లో మాణిక్‌రావు ప్రచారం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో గురువారం సర్వమత ప్రార్థనల అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు అల్గోల్ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ప్రతీ గడపకు వెళ్లి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను గురించి ఎమ్మెల్యే వివరించారు. మరొకసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, నియోజకవర్గ ఇన్చార్జి దేవీప్రసాద్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, పార్టీ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ తదితరులు మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ.. వారి కష్టసుఖాల్లో తోడుంటున్న మాణిక్‌రావును గెలిపించుకుందామన్నారు.

పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల విధుల నిర్వహణకు ఏర్పాటు చేసిన ఆయా కమిటీల నోడల్ అధికారులు తమ విధులను పూర్తి అవగాహనతో చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత నోడల్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిట రింగ్ కమిటీ, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎక్స్ పెండీ చర్ మానిటరింగ్ కమిటీ,స్వీప్, తదితర కమిటీల నోడల్ అధికారులు, ఎన్నిక విభాగపు అధికారులతో ఆయా కమిటీల పనితీరుపై కలెక్టర్ కూలంకషంగా చర్చించారు. ఆయా కమిటీ లు చేస్తున్న పనులు, నిర్వహిస్తు న్న రిజిస్టర్లు, రిపోర్టులను పరిశీలించి,పలు సూచన లు చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కి ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చే దరఖాస్తులు, వాటిని పరిశీలించే విధానం, అనుమతులు జారీ చేయ డంలో పాటించాల్సిన నిబంధనలు, తదితర అంశాల పై చర్చించి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసీఎంసీ కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు సమావేశమై పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యం తరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖా స్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడి యోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఉర్దూ, హిందీ, ఆంగ్ల మాధ్యమాలు సహ అన్ని దిన పత్రికలు, ఈ పేపర్స్, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్స్ ప్రతి రోజు పరిశీలిస్తూ ఎన్నికల ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్, ఎన్నికల ప్రవర్తన నియమావళికి భిన్నంగా అభ్యంతరకర రీతిలో ఉండే అంశాలతో కూడిన న్యూస్‌ను గుర్తించాలని సూ చించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్, తదితర సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను నిత్యం నిశితంగా పరిశీలన చేయాలన్నారు. ఆయా రిజిస్టర్ లను సజావుగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఎంసిసి టీం, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని నోడల్ అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, డీపీఓ సురేష్ మోహన్, డీఈఓ డిఈఓ శ్రీనివాసరావు, డీటీఓ కవిత, డీసీఓ ప్రసాద్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, డీపీఆర్ఓ విజయలక్ష్మి, డీడబ్ల్యూఓ సంధ్యారాణి, ఏవో పరమేశ్వర్, ఎన్నికలు విభాగపు సూపరింటెండెంట్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కాశీపూర్ గ్రామ వాసులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని కాశింపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి చంద్రశేఖర్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్లు మొగుడంపల్లి రామయ్య, రాజు, చర్చి లెమన్ ఇప్పేపల్లి మల్లేశం, చర్చిపెద్దలు ఇప్పేపల్లి రామయ్య, కాశీపూర్ యువ నాయకులు జెన్ జూర్ చిరంజీ వి, రవి, నరేష్, గోపాల్, నర్సింలు, సంజుకుమార్, బాలరాజ్, నరేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ రాములు, మండలా ధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ నాగేష్, పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అశోక్, కేశవరెడ్డి, డిప్యూటీ సర్పంచ్ విజయ లక్ష్మి జగన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా గంప రామారావు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఐఎన్టీయూసీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా పటాన్‌చెరు పట్టణానికి చెందిన న్యాయ వాది గంప రామారావుకు అఖిల భారత ఐఎన్టీయూసీ అధ్యక్షులు డా.జి సంజీవ రెడ్డి, ఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు సత్యజిత్ రెడ్డిల సమక్షంలో గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో ఆయన మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కొరకు తమవంతు పోరాడు తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి, ఏషియన్ పెయింట్స్ ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం నాయకులు చంద్రమౌళి భోజరాజు, వీరారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

29న బీఆర్ఎస్ కార్మిక విభాగం సమావేశం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 29న పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజక వర్గ స్థాయి కార్మికుల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి నాలకంటి యాదగిరి యాదవ్ ప్రకటనలో తెలిపారు. ప్రతీ ఒక్క కార్మికుడు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, SANGA REDDY DISTRICT, AT SANGA REDDY
O.S. NO. 908 OF 2023

Between:
Gangula Sunitha And Others ...Plaintiffs
AND
The Tahsildar, Ameenpur Mandal and Others ....Defendants

To,
1. The Tahsildar, Ameenpur Mandal, Sanga Reddy District.
2. The Municipal Comissioner, Ameenpur Municipality, Sanga Reddy District
3. All Concerned

NOTICE

The Plaintiff herein filed the above suit for the relief of Declaration to declare them as the legal Heirs of Late Gangula Sesha Reddy and the same is pending for your appearance. The Hon'ble Court ordered to issue Notice for your appearance by way of this Publication in the above suit and the case is posted for your appearance on 10.11.2023 at 10.30 A.M. either personally or through your counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

// BY ORDER OF THE COURT //
B. KRISHNA KUMAR
Advocates,
#5-146, Hyd Road, Shankarpally, R.R.District.
Cell: 9030748858

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి..





నవతెలంగాణ-జోగిపేట, నారాయణఖేడ్

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలు విమర్శించారు. రైతుబంధు ఆపాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇందుకు నిరసిస్తూ గురువారం జోగిపేట చౌరస్తాలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అందోల్‌లో చంటి క్రాంతికిరణ్, ఖేడ్‌లో భూపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ.. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని.. ఆ పార్టీకి రైతుల ఉసురు తగులుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర టీపీసీ చైర్మెన్ మఠం బిక్షపతి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు శివ శేఖర్, శ్రీకాంత్, వెంకటేశం, శ్రీధర్, చందర్, దుర్గేష్, లక్ష్మణ్, వెంకటేశం, ఫైజల్, నాగరాజు, మారుతి, సాయి కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-బిడిపిబొల్లారం

గాంధీనగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. గాంధీనగర్‌లో వీధిలైట్లు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నదన్నారు. పక్కనే రామ మందిరం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువ కులు మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వెంటనే కమిషనర్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని.. తన సొంత నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానన్నారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎన్నికల కోడ్ నియమావళిని ప్రతీ ఒక్కరూ పాటించాలని హద్నూర్ ఎస్సై రాము నాయుడు అన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పాత నేరస్తులను ఇప్పటివరకు 73 మందిని అదుపులోకి తీసుకొని బైండోవర్ చేశామన్నారు. కేసులు ఉన్న వారు సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. మండలంలో 62 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని.. 3 మూడు పోలింగ్ కేంద్రాలు (మిర్జాపూర్ (ఎన్), రేజింతల్, గుంజేట్టి) సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేవారు తప్పనిసరిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు గాని వ్యక్తిగతంగా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోడ్ అమల్లో భాగంగా హుస్సెల్లి, మల్గి, కర్ణాటక సరిహద్దు చెక్ పోస్ట్‌లో నిత్యం తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు రూ.5 లక్షల 50 వేల నగదును, 190 లీటర్ల లిక్కర్ మద్యాన్ని సీజ్ చేసినట్టు విలేకరులతో ఎస్సై తెలిపారు. ఎన్నికల కోడ్ సూచనలు అందరూ పాటించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరనున్న పుల్కల్ సర్పంచ్

నవతెలంగాణ-పుల్కల్

బీజేపీని వీడి.. త్వరలోనే కాంగ్రెస్‌లో చేరను న్నట్టు పుల్కల్ గ్రామ సర్పంచ్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అధిక లాభాలు వచ్చే తన సొంత వ్యాపారాలను మానుకొని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కానీ ఇప్పటి వరకు రాష్ట్రాన్ని పాలించిన పాలకులు తమ గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించలేదన్నారు. దీంతో గ్రామంలో సమస్యలన్నీ ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఈ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, త్వరలోనే మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు చెప్పారు.

దళిత ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

ఈ నెల 29న జోగిపేటలో జరిగే దళితుల ఆశీర్వాద సభకు దళితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఆనంద్, మాజీ ఎంపీపీ చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జోగిపేటలో నిర్వహించే దళితుల ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి దళితుల సోదరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరవుతున్నారని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో చంటి క్రాంతికిరణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో మక్తక్యాసారం గ్రామ సర్పంచ్ మల్లేశం, హైద్లాపూర్ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు నాగేష్, మొగులయ్య, అంజి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సంగారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పట్నం మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పట్నం మాణిక్యంను నియమించినట్టు మంత్రి హరీశ్ రావు తెలిపారు. అందరూ కలిసి సమన్వయంతో ఉంటూ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సభలు, సమావేశాల్లో వివరించాలని చెప్పారు. కులం, మతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేయాన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ గెలిచి, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారన్నారు. మంచి తనానికి మారు పేరు అయిన చింతా ప్రభాకర్ ను ప్రజలు మంచి మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన కేసీఆర్ హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. చింతా ప్రభాకర్ భారీ మెజార్టీ తో గెలిపించుటకు కృషి చేస్తానన్నారు.

ఎమ్మెల్యేకు భవసార్ క్షత్రియ రంగరాజ్ సమాజం మద్దతు



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ పటాన్చెరు నియోజకవర్గ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాలోరెడ్డికి కుల, మతాలకు అతీతంగా ఏకగ్రీవాల మద్దతుల పరంపర సాగు తుంది. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధి లోని భవసార్ క్షత్రియ సమాజం నియోజకవర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎమ్మెల్యేకు మద్దతు తెలుపు తూ తీర్మా నం చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో భవసార్ క్షత్రియ రంగరాజ్ సమాజం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని కలిసి, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఏకగ్రీవ మద్దతును ప్రకటించారు.

జోగిపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కోపరేటివ్ సహకార సంఘం అధికా రి విజయ కుమార్, మార్కెట్ సెక్రెటరీ సునీల్ కుమార్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అందోల్ పీఏసీఎస్ సీఈవో కడల నరసింహులు, మార్కెట్ సూపర్వైజర్ పండరి, సిబ్బంది మురళి, భరత్ పాల్గొన్నారు.

జంగంపేటలో మంచి నీటి సమస్య

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జంగంపే ట పంచాయతీ గ్రామంలో తీవ్రమైన మంచి నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా గల వాటర్ ప్లాంట్ పని చేయకపోవడంతో గుక్కెడు మంచినీరు దొరికే పరిస్థితి లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. పక్షం రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్ బాగు చేయించాలని కోరుతున్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-పుల్కల్

రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం పుల్కల్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఆసరాగా నిలుస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలనుకోవడం సరికాదన్నారు. ఇకముందు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లె సంజీవయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగూర్ సర్పంచ్ రాజా గౌడ్, కనక రెడ్డి, రైపాడు గ్రామ అధ్యక్షులు రాజు, రాదయ్య, అబిక్ తదితరులు ఉన్నారు.

పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం జరగనున్న పద్మశాలి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని గురువారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ యువత గౌరవ అధ్యక్షుడు నాని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే పద్మశాలికి ఎమ్మెల్యే సీటు సంగారెడ్డి నియోజకవర్గానికే కేటాయించడం అభినందనీ యమన్నారు. కాబట్టి ఇక్కడి పద్మశాలీలు ఐక్యతను చాటి చెప్పి.. చింతా ప్రభాకర్‌ను గెలిపించాలన్నారు.

2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది?



- రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చిన కేసీఆర్
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీల అమలు
- సీడబ్ల్యూసీ మెంబర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట

2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్న తెలంగాణ సర్కార్ మాట ఏమైందని సీఎం కేసీఆర్‌ను సీడబ్ల్యూసీ మెంబర్, మాజీ ఉప ముఖ్యమంత్రి, అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ ప్రశ్నించారు. అందోల్ గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో క్లారిటీ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఉద్యోగుల భర్తీ పక్కకు పెట్టి నిరుద్యోగ యువతను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. 2009లో 58 వేలతో మెగా డీఎస్సీ వేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుం దనారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అవినీతి జరిగిందన్నారు. నేడు యువత అభద్రతాభావంతో ఉన్నారన్నారు. మహిళలకు పావుల వడ్డీ ఎందు కు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీ అటు ఉంచితే పేపర్ లీక్‌లతో ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుకుంటుందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు పేపర్ లీకు ప్రస్తావన రాలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్య వైద్యం ఉద్యోగాలపై దృష్టి సారిస్తామన్నారు. అంతకుముందు రంగనాథ స్వామి దేవాలయంలో పూజల అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, డాకూరి శంకర్, మాజీ ఎంపిటిసి డి.వెంకటేశం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు 100 సీట్లు ఖాయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ప్రచార రథాలు ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతీ పల్లెను ప్రగతికి ప్రతిరూపంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లు కైవసం చేసుకుంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అసెంబ్లీ ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏండ్లలో సాధించని ప్రగతిని సీఎం కేసీఆర్ నాయకత్వంలో 10 ఏండ్లలో చేసి చూయించామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి పల్లెను ప్రగతికి ప్రతిరూపంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు జిమ్మిక్కులు చేసిన టిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆపలేరని అన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యం కాకున్నా తెలంగాణలో అమలు చేస్తామంటూ ప్రగాల్బాలు పలకడం ప్రతిపక్షాలకే చెల్లిందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయని నమోదు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది

- ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు
- సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మెన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్



నవతెలంగాణ-సదాశివపేట

రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని.. బీఆర్ఎస్‌కు ఇక కాలం చెల్లిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సదాశివపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ పట్నం విజయలక్ష్మి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు మున్సిపల్ సత్యానారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దన్న, కంది కృష్ణ, సంగమేశ్వర్ మగ్దుంపటేల్ చిరు దిడిగే నాగేష్, కడలి అంజి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాయిపాడు రమేష్, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'ఈఎస్ఐ'లో ప్రయివేటు హాస్పిటల్స్ దందా

- ఓపీ, క్యాజువాల్టీ వద్ద చక్కర్లు కొడుతున్న ప్రయివేటు ఆసుపత్రి మార్కెటింగ్ వ్యక్తులు
- ప్రలోభాలకు గురిచేస్తూ.. యథేచ్ఛగా ప్రయివేట్లకు రెఫర్‌లు.. సహకరించిన వారికి మామూళ్లు..
- ఈఎస్ఐ కార్పొరేషన్ అధికారులు వెంటనే దర్యాప్తు చేయాలి
- సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రపురంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ప్రయివేటు హాస్పిటల్స్ వారి దందా యథేచ్ఛగా సాగుతుంది. ఆసుపత్రిలోని పలువురిని ప్రలోభాలకు గురి చేసి.. రోగులను ప్రయివేటుకు రెఫర్ చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి ఆరోపించారు. రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో గురువారం పర్యటించగా పలు విషయాలు తనను ఆశ్చర్యానికి గురి చేశాయన్నారు. ఈఎస్ లోనూ అంత దర్జాగా ప్రయివేటు వ్యక్తులు మార్కెటింగ్ చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఇష్టారాజ్యంగా ప్రయివేటు ఆంబులెన్స్‌లు, మెడికల్ ఓపిల వద్ద, క్యాజువాల్టీ దగ్గర మార్కెటింగ్ వాళ్ళు ప్రయివేటు ఆసుపత్రులకు రెఫర్ కోసం చక్కర్లు కొడుతున్నారన్నారు.వారు చేసే ప్రలోభాలకు గురై పలువురు ప్రయివేటుకు రెఫర్ చేస్తున్నారని.. వారికి మామూళ్లు చెల్లిస్తూ దందా సాగిస్తున్నారని ఆరోపించారు. సోమ, మంగళ, గురు, శుక్రవారాల్లో మెడికల్ ఓపి ఉన్నప్పుడు ప్రయివేటు హాస్పిటల్స్‌కు సంబంధించిన మార్కెటింగ్ వాళ్ళు ఓపి వద్దనే కాపుకాస్తూ.. అక్కడికి వచ్చే రోగుల జబ్బులను పసిగట్టి ఆయా డ్యూటీలో ఉన్న డాక్టర్‌తో రెఫర్ చేయించుకుంటున్నారు. లేని రోగాలను కూడా పెద్దగా చూపిస్తూ ఈఎస్ఐ కార్పొరేషన్ నుంచి డబ్బులు గుంజడానికి పెద్ద ఎత్తున బిల్లులు చేస్తున్నారని ఆరోపించారు. తమ, తమ కుంటుబాల ఆరోగ్యం కోసం కార్మికులు తమ వేతనాల నుంచి అలాగే యాజమాన్యం కూడా నెలవారీగా కార్పొరేషన్‌కు తమవంతు వాటాను చెల్లిస్తున్నదన్నారు. అలాంటి డబ్బులను తప్పుడు పద్దతుల్లో కాజేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఆస్పుపత్రి పార్కింగ్ స్థలంలో ప్రయివేటకు సంబంధించిన అంబులెన్స్‌లను యథేచ్ఛగా నిలుపుతున్నారన్నారు. ఈఎస్ఐ గుమ్మం దగ్గర, ఓపీల వద్దే ప్రయివేటు అంబులెన్స్ వ్యక్తులు చక్కర్లు కొడుతూ.. యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నాం న్నారు. పేషెంట్లకు, డాక్టర్లకు వలవేస్తూ వాళ్ళ ఆసుపత్రికి రెఫర్ చేయించుకుంటున్నారని.. దాంతో ఈఎస్ఐ కార్పొరేషన్ నుంచి పెద్ద ఎత్తున డబ్బులు ప్రయివేటు హాస్పిటల్స్‌కు బిల్లుల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి వస్తున్నదన్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్తున్న ఈఎస్ఐ డాక్టర్లు ఇంత పెద్ద ఎత్తున ప్రయివేటు హాస్పిటల్లో పంపడం దేనికి సందేశ మన్నారు. ఈ యొక్క రెఫరీలపై సూపరింటెండెంట్‌తో సహా డాక్టర్ల అందరి పాత్ర ఉన్నదని ఆరోపించారు. ఈ విషయంపై మెడికల్ డైరెక్టర్ ఈఎస్ఐ కార్పొరేషన్ దర్యాప్తులు చేయాలని.. అలాగే కార్పొరేషన్ అధికారులకు కంప్లైంట్ చేస్తామన్నారు.

కిలోన్నర ఎండు గంజాయి పట్టివేత



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని రామచంద్రపూర్ చౌరస్తా వద్ద కిలోన్నరా ఎండు గంజాయిని పట్టుకున్నామని ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎండి అబ్దుల్ రజాక్ ఆదేశాల మేరకు గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్, డిటిఎఫ్ బృందం ఆధ్వర్యంలో రామచంద్రపూర్ చౌరస్తా వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తున్న సమయంలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ టు వీలర్ బజాజ్ డిస్కవరీ బైకును ఆపి తనిఖీ చేయగా అందులో కిలోన్నర ఎండు గంజాయి లభించిందన్నారు. సుమారు దీని విలువ రూ.16,500లు ఉంటుందని ఎండు గంజాయిని తరలిస్తున్న ప్రేమ్ కుమార్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద బైకును, సెల్ ఫోన్ స్వాధీన పరుచుకొని సీజ్ చేశామని తెలిపారు. ఈ తనిఖీలో సిబ్బంది ఎల్లయ్య, చంద్రయ్య ,ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రవి , కలవ రాజు, నవీన్ , నరేష్, హరీష్ తదితరులు ఉన్నారు.

పురాతన దేవాలయాన్ని సందర్శించిన పిహెచ్డి విద్యార్థి

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సుమారు 250 సంవత్సరాల క్రితం నాటి స్వయంభు వెలసిన శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని పిహెచ్డి విద్యార్థి రమ్యకృష్ణ గురువారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పురాతనమైన దేవాలయాలపైన పీహెచ్డీ చదువుతున్న విద్యార్థి రమ్యకృష్ణ సందర్శించి దేవాలయం విశిష్టతను తెలుసుకుంటున్నారు. పురాతన రాజుల కాలంలో దేవాలయం ఏ విధంగా నిర్మించారో వారికి సంబంధించిన వాస్తు శాస్త్రంపై పరిశోధన చేస్తున్నామని తెలిపారు. శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త కిషన్ రావు దేశముఖ్ ఆ విద్యార్థిని సన్మానించారు. ఆలయ అభివృద్ధికి కిషన్ రావు దేశముఖ్ తన సొంత ఖర్చులు సుమారు రూ.20 లక్షల పైబడి ఖర్చు చేసి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. పూజారులను తీసుకువచ్చి దీపదూప నైవేద్యాలకు సొంతంగా ఖర్చు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పురుషోత్తమ, కనకరాజు, స్వామి, భూపాల్, రాజు మల్లయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు


బాలుడిని రక్షించిన వ్యక్తికి అభినందనలు

నవతెలంగాణ-వెల్దుర్తి : ప్రాణాపాయం నుంచి ఓ బాలుడిని త్రుటిలో తప్పించిన సంఘటన గురువారం మాసాయిపేటలో చోటు చేసుకుంది. స్థానిక సర్పంచ్ మధుసూదన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట మండలం పోతనపల్లి గ్రామానికి చెందిన యాదమ్మ అంజయ్య దంపతుల కుమారుడు సాయి (14) మండల కేంద్రంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లే టైంలో తల్లిని ఖర్చుల నిమిత్తం రూ. 100 అడిగినట్లు తెలిపారు. తల్లి వద్ద లేక ఇవ్వలేకపోవడంతో ఆగ్రహానికి గురై సాయి ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో చెప్పి గ్రామ పరిసరాల్లో ఉన్న బంగారమ్మ దేవాలయం వద్దకు పరుగులు తీసి ఎదురుగా వస్తున్న రైలుకు ఎదురు వెళుతుండగా తల్లి యాదమ్మ అదే వేగంతో కొడుకును వెంబడిస్తూ రైలు రైలు అని అరిచినా వినకుండా ఇద్దరు అదే వేగంతో పరుగులు తీస్తుండగా అదే గ్రామానికి చెందిన తలారి రాజు అనే వ్యక్తి ఇద్దరిని పక్కకు తోసేసి ప్రాణాలు కాపాడి స్వల్ప గాయాల పాలైన రాజును సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ఎంతో అభినందించారన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ

బీజేపీరాష్ట్ర నాయకులు, జెడ్పీటీసీ విజయ్ కుమార్

నవ తెలంగాణ-హవేలి ఘనపూర్



బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో ప్రత్యామ్నా యం బీజేపీ అని బీజేపీ రాష్ట్ర నాయకులు, జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఢిల్లీలో, గల్లీలో లేదని బీఆర్ఎస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడిగే హక్కు ఉందన్నారు. ప్రతి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి బీజేపీలోనే సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీ పాల్, మండల ఉపాధ్యక్షుడు రూపేందర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్యాంసుందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కుమార్ నాయక్ బీసీ మోర్చా అధ్యక్షుడు మంగలి రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ అనిల్ కుమార్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ సెంటర్ల లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

జిల్లా ఎన్నిక అధికారి, కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

సాధారణ ఎన్నికలు 2023లో భాగంగా మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో గురువారం మెదక్, నర్సాపూర్, నియోజక వర్గాల కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, నవంబర్ 15 లోపు కౌంటింగ్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్ నెట్.మీడియా పాయింట్, బారికేడ్లను,విద్యుత్ సరఫరా, త్రాగునీరు లాంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ అనంతరం ఈవీఎం వివి



ప్యాట్ లను భద్రపరచడానికి పిల్లికోట్యల్ లోని పాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ,నర్సాపూర్ ఆర్డీఓలు అంబదాస్ , శ్రీనివాస్, మెదక్,



హవేలీఘణపూర్ తహసీల్దార్ లు శ్రీనివాస్, నారాయణ ఈ ఈ పి ఆర్ నర్సింలు, మండల సర్వేలు యాదగిరి గౌడ్, రమేష్ లు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలు

మూడోసారి కెసిఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

జెడ్పి చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ ప్రజలను ఆదుకుంటున్నారని అలాంటి సీఎంను తిరిగి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జెడ్పి చైర్‌పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని అగ్రహారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ జి.ఎలక్షన్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రిగా పాలను కొనసాగిస్తున్న కేసీఆర్‌ను గెలిపించుకునే బాధ్యత మనదేనన్నారు. మనమంతా గజ్వేల్ నియోజకవర్గంలో ఉండడం మన



అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రేణుక ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు శివగోని పెంటా గౌడ్, కళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండారు బిక్షపతి, నాయకులు బండి నరేందర్ గౌడ్, అంబపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవెందర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతం అవుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవెందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆమె పాపన్నపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మండల పరిధిలోని డాక్యా, రాజ్యాతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందన్నారు. మళ్ళీ అధికారంలోకి వస్తే అసైన్మెంట్ భూముల నిబంధనలను సులభతరం చేస్తామన్నారు. తండాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలన్న లక్ష్యంతో తండాలను గ్రామ పంచాయతీలుగా చేశామన్నారు. కాగా కాంగ్రెస్ నాయకులు రైతుబందు ఆపమని ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. కాంగ్రెస్ వాళ్ల ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గెలవలేరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేశశిధర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మండల బీఆర్ఎస్



అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్ రైతు సమన్వయ సంఘం మండల అధ్యకులు శ్రీనివాస్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్, మార్కెట్ చైర్మన్ వెంకట్ రెడ్డి, గురు మూర్తి గౌడ్, లింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభకు రండి దీవించండి

నవతెలంగాణ-టేక్మాల్

ఆశీర్వాద సభకు తరలివచ్చి ఆశీర్వదించాలని అందోల్ నియోజకవర్గం ఆశీర్వాద సభ కన్వీనర్ అల్మాయపేట మొగులయ్య అన్నారు. గురువారం టేక్మాల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అందోల్‌లో జరుగుతున్న ఎన్నికలు స్థానికులకు స్థానికేతరుల మధ్యన ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంగాభావించాల్సి వస్తుందన్నారు. స్థానికుడు వచ్చిన తర్వాతనే నాయకత్వ స్థానాన్ని ఇక్కడి యువకులు అలవర్చుకున్నారన్నారు. ఈనెల 29న జోగిపేటలో జరిగే ఆశీర్వాద సభ అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, చింత రవి, డాక్టర్ సాయి, విజిలెన్స్



మానిటరింగ్ కమిటీ మెంబర్ మహేందర్, కూనదొడ్డి శ్రీనివాస్, శివకుమార్, అశోక్, రామచందర్, బొబ్బిలి సుధాకర్‌లు ఉన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొజ్జ భాస్కర్ గౌడ్ గురువారం కంఠరెడ్డి తిరుపతి రెడ్డి చొరవతో పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతనానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు అందె కొండల్ రెడ్డి, పప్పుల బాపురెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మవురం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డిశెట్టి రవీందర్, కల్వకుంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు నర్సిములు కనకరాజు, సురేష్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



అనారోగ్యంతో బాధపడుతూ యువతీ ఇంట్లో ఉరి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకున్నారు. మండల పరిధిలోని తొగిట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. హవేలీ ఘనాపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాలు తొగిట గ్రామానికి చెందిన తలారి సాయిలు- సిద్దమ్మ కుమార్తె మ్లైర హేమలత(23) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఐదేళ్ల క్రితం చిన్న శంకరంపేట మండల ఎస్ కొండాపూర్‌కు చెందిన మోర శేఖర్ తో వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర పాప ఉంది. హేమలత పుట్టింటికి వచ్చి ఉంటుంది.గత కొన్ని రోజుల నుంచి హేమలత అనారోగ్యానికి గురైంది. ఉదయం తల్లి సిద్దమ్మ కట్టెల కోసం వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో హేమలత చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.